పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలు సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలి

– కేంద్ర సహాయ మంత్రి నారాయణ స్వామి

దివ్యాంగులకు రూ.3.25 కోట్ల విలువైన 3711 పరికరాల పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం: దివ్యంగులకు సహకరించడానికి పరిశ్ర మలు, కార్పొరేట్ సంస్థలు సి.ఎస్.ఆర్ నిధులను కేటాయించాలని కేంద్ర సామాజిక న్యాయ, సాధికార శాఖా సహాయ మంత్రి ఎ. నారాయణ స్వామి తెలిపారు. ప్రస్తుతం 80 శాతం మేర సహాయాన్ని అందిస్తున్నారని, ఇది శత శాతం కావాలని అన్నారు. శనివారం రాజీవ్ క్రీడా ప్రాంగణంలో అలింకో సంస్థ ద్వారా దివ్యంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైకల్యం అనేది భగవంతుని శాపం కాదని, మానవ తప్పిదమేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. వైద్యుల తప్పిదం కూడా లేకపోలేదని, చిన్నప్పుడే ఇంటివద్దనే అంగవైకల్యాన్ని గుర్తించి వైద్యులు తగు వైద్యాన్ని అందించడం బాధ్యత గా భావించాలని అన్నారు. వైకల్యం ఏ రూపం లో ఉన్నా వెంటనే నిరోధించడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. విద్యావంతులు సమాజ సేవకు ముందుకు రావాలని తెలిపారు. అలింకో సంస్థ ద్వారా పంపిణీ చేస్తున్న ఉపకరణాలు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు కలిగి ఉన్నాయని తెలిపారు. ప్రజాప్రతినిధులకు సేవ చేయాలనే తపన ఉంటే సాధ్యం కానిది లేదని, నేడు ఈ కాంప్ లో ఉపకరణాలు పంపిణీ చేయడానికి పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్ కృషి వల్లనే 3.25 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ దివ్యంగుల్లో ఆత్మ స్థైర్యాన్ని కలిగిస్తూ 1వ తేదీని పింఛన్ అందించడం జరుగుతోందన్నారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అంగవైకల్యం కలిగిన వారికి అన్ని విధాలా అండగా నిలుస్తున్నామని అన్నారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ పేదలకు అంగవైకల్యాన్ని అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరగానే మంత్రి సానుకూలంగా స్పందించి 3.25 కోట్ల రూపాయలను మంజూరు చేయడానికి ముందుకు వచ్చారని జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. బాటరీ వాహనాలకు బాటరీ 4 గంటలు ఛార్జ్ చేస్తే 40 కిలోమీటర్ల దూరం నడుస్తుందని, మరమ్మతులు వచ్చినా ఆలింకో వారే చేస్తారని అన్నారు. ఇంత పెద్ద మొత్తం లో ఉపకరణాలు అందించడం రాష్ట్ర లోనే ఇది తొలిసారని అన్నారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ 16 రకాల పరికరాలను 2338 మంది లబ్ధిదారులకు 3711 ఉపకరణాల ను ఒకేసారి అందించడం గొప్ప విషయమని అన్నారు. ఆయార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్ ఎం.పి లాడ్స్ నుండి 70 లక్షలు కేటాయించారని, సమాజం లో అందరూ సమానంగా జీవించడానికి ఇటువంటి ప్రయత్నం ఎంతైనా అవసరమని అన్నారు. ఇంకనూ మిగిలిపోయిన దివ్యంగులకు కూడా వారికి అవసరమైన ఉపకరణాల ను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాటరీ తో నడిపే ట్రై సైకిల్స్ , వ్యాకింగ్ స్టిక్స్, బ్రెయిలీ కిస్, ట్రై సైకిల్స్ తదితర ఉపకరణాలు అందజేశారు. కార్యక్రమంలో ఎం.ఎల్.సి ఇందుకూరి రఘురాజు, శాసన సభ్యులు కంబాల జోగులు, కడుబండి శ్రీనివాస రావు, నగర మేయర్ విజయలక్ష్మీ, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆలింకో ఎం.డి సంజయ్ మండల్, ఎం.పి.పిలు, జెడ్.పి.టి.సి లు, డి.ఆర్.డి.ఏ, మెప్మా పిడి లు కల్యాణ చక్రవర్తి, సుధాకర్, వికలాంగుల శాఖ ఏ.డి జగదీష్, ఎం.పి.డి.ఓ లు, జిల్లా అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు విధానం రద్దు చేస్తానని ఇచ్చిన మాట తప్పిన జగన్మోహన్‌రెడ్డి

ఏఐటియుసి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం

విశాలాంధ్ర-రాజాం : ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్ మొద లైన కాంట్రాక్టు వర్కర్లను వైసిపి అధికారంలోకి వస్తే పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన మాట తప్పిన ముఖ్యమంత్రి జగ్నమోహన్ రెడ్డి అని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మధ్యాహ్నం ప్రభుత్వ రాజాం ఆసుపత్రిలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో యూనియన్ జిల్లా సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్ ఆధ్వర్యం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో అశోక్ మాట్లాడుతూ హాస్పిటల్స్ లో ఉన్న పేషేంట్లకి ఇబ్బంది కలగకుండా, ప్రాణాలు లెక్కచేయకుండా ఆసుపత్రులను శుభ్రం చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు, దగ్గరుండి ప్రతి పనిని పరిశీలిస్తున్న సూపర్వైజర్లు, ఆసుపత్రి కంటికి రెప్పలా కాపాడుతున్న సెక్యూరిటీ గార్డులకి టి.వి.టి గ్రూప్, స్మాట్ లేండ్ గ్రూప్ కాంట్రాక్టర్లు ఇద్దరూ ఎవరి దన్నో చూసుకుని 3 నెలలగా జీతాలు చెల్లించకుండ పస్తులు పెట్టీ వెట్టి చెక్కిరి చేయించుకుంటారా అని మండిపడ్డారు. ప్రభుత్వం వర్కర్ల జీవితాలను దళారీ వ్యవస్థ చేతుల్లో పెట్టేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలు వెంటనే కలుగజేసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ అందరిని అప్కాశ్ లో చేర్చి ప్రతి నెలా జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్కర్స్ తో కాయాకల్పలాంటి పనులు చేయించుకుని అవార్డులు అధికారులకి, కష్టించి పని చేస్తున్న వర్కర్స్ కి వేధింపులు, ఆకలి మిగులుతుందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి పెండింగ్ జీతాలు చెల్లించి, ప్రభుత్వం ఇచ్చిన జీవో ల ప్రకారం కాంట్రాక్టర్లు చేత జీతాలు ఇప్పించి వర్కర్స్ సమస్యలు సామరస్యంగా పరిష్కారం చేయలేని పక్షంలో రానున్న రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరంగా చేస్తామని హెచ్చరించారు. తరువాత జరగబోయే పరిస్థితులకి మీరే బాధ్యత వహించాల్సి వస్తుందని బుగత అశోక్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బాలి గౌరినాయుడు, రాజాం ఆసుపత్రిల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

కాంట్రాక్టు సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి : ఏఐటీయూసీ

నెల్లిమర్ల: ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ కోరారు. నెల్లిమర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద శనివారం కాంట్రాక్టు సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రులలో పనిచేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్, సెక్యూరిటీ గార్డులు, సూపరువైజర్లకు మూడు నెలలుగా జీతాలు చెల్లించకుండా పస్తులతో వెట్టి చాకిరీ చేయి స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ గత కొన్నాళ్లుగా ఆందోళనలు చేస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి నెల్లిమర్ల నియోజకవర్గ నాయకులు తాళాడ సన్నిబాబు పాల్గొన్నారు.

యువతరం పుస్తక పఠనం పెంపొందించుకోవాలి

ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ

విశాలాంధ్ర-చీపురుపల్లి: వెంకటరమణ డిగ్రీ కాలేజ్ అవరణంలో ఆశయ రూరల్ లైబ్రరీ మరియు అశయ యూత్ అసోషియేషన్ అధ్యక్షులు రెడ్డి రమణ ఆధ్వర్యంలో మొబైల్ బైక్ లైబ్రరీ పర్యటన చేశారు. ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులు యువత పుస్తక పఠనంపై అవగాహన కల్పించడం వారికి పుస్తకాలు ఇచ్చి చదివించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఇంటికి పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని, అలాగే ఈ సంవత్సరం నుండి 12 పాఠశాల మరియు కాలేజ్ దత్తత తీసుకుని ఒక రోజు మొబైల్ లైబ్రరీకి వెళ్లి వారితో ఒక రోజు పుస్తకాలు చదివించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహోన్నత విజ్ఞానాన్ని అందించేది పుస్తకం మాత్రమే బుక్స్ చదివే అలవాటు ఉన్నవారిలో కాన్సెంట్రేషన్, సూపర్ మెమోరీ, రీసనింగ్, డెసిషన్ మేకింగ్ మాములు వ్యక్తుల కన్నా ఎక్కువగా వుంటాయని డాక్టర్ల పరిశోధనలో తేలింది. అలాగే రిలేషన్స్ ని పర్ఫెక్ట్ గా మెయింటైన్ చేయటానికి, ఎమోషనల్ బాలన్స్ కి కూడా బుక్ రీడింగ్ హెల్ప్ చేస్తుంది. ఆరు నిమిషాల పాటు చదవడం ద్వారా మానసిక ఒత్తిడి మూడింట్లో రెండింతలు తగ్గిపోతుందని అధ్యయనాలు వెల్లడించాయి. పుస్తక పఠనం వలన భాషా సామర్థ్యం అలవడుతుంది, కథలు సాహిత్యం పుస్తకాలు జాతీయ నాయకులు పుస్తకాలు ఆధ్యాత్మిక పుస్తకాలు నేటి తరం చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆదినారాయణ, లెక్చరర్ ఆశయ సంస్థ సభ్యులు శ్రీనివాసరావు, సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మహిళల కోలాట ప్రదర్శన

విశాలాంధ్ర-శృంగవరపుకోట: హిందూ ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా ఎస్.కోట లోని శ్రీదారగంగమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో శుక్రవారం రాత్రి ముషిడిపల్లి గ్రామ మహిళల కోలాటం ప్రదర్శన, ధర్మవరం వారిచే నిర్వహించిన భజన కార్యక్రమం ఆహుతులను అలరించింది. కోలాటం, భజన ప్రదర్శనలు ఇచ్చిన వారిని పుణ్యగిరి దేవస్థానం చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, ఈఓ నాగేంద్ర, అర్చకులు రాజగోపా లాచార్యులు, డైరెక్టర్లు, సిబ్బంది అభినందించారు. ఆధ్యాత్మికత, సంప్రదాయ పద్ధతులను కొనసాగించి హిందూ దేశ కీర్తిని, గౌరవ ప్రతిష్టలను ఇనుమడింప జేయాలని చైర్మన్ రామకృష్ణ సూచించారు.

పంటకోసం ఆరాటం-బ్రతుకు తెరువుకు పోరాటం..

– వర్షాలకోసం ఎదురుచూపులు

– వరి పంట తడుపునకై పడరాని పాట్లు

కరువు మండలంగా ప్రకటించాలని రైతన్నల డిమాండ్

విశాలాంధ్ర-వేపాడ: మండలంలో కరువు ఛాయలు అలముకున్నాయి. ఈ ఏడాది వరి పంట పుష్కలంగా పండుతుందని ఆశించిన రైతులు భంగపాటుకు గురయ్యే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వర్షాభావ పరిస్థితులు నెలకోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పంట చేతికందే సమయంలో వరుణుడు కరుణించక పోగా సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండడంతో మెట్టు పోలాల్లోని వరి ఊపిరి వదిలేస్తోంది. నీరు లేక వరి పంట పూర్తిగా ఎర్రబారిపోతుంది. ఇక పల్లపు ప్రాంతాల్లోని వరి పొట్టదశ దాటి ఈనిక దశలో ఉండగా వర్షాలు పడక గింజ పాలుపోసుకునే అవకాశం కనిపించడం లేదు. కొంత మంది రైతులు ఆర్థికంగా బలపడి ఉండి నీటి ఇంజన్లుతో రాత్రి పగలు అనక చెరువుల్లోని నీటిని తోడుకొనే పరిస్థితిలో ఉన్నారు. మరికొంత మంది పేదరైతులు నీటి గోడలతో తోడుతుండగా నిస్సహాయరీతిలో ఉన్న పేద రైతులు బకెట్ ను చేత బట్టి రోడ్డు ప్రక్కన గల కాలువల్లోని నీటిని స్వేదం చిందిస్తూ కొద్దికొద్దిగా తడపడం చూస్తే రైతన్నలు పడుతున్న కష్టాలు కన్నీళ్లు పెట్టిస్తున్నాయి. మరికొంత రైతులు వరుణుడు కరుణించక పోవడంతో ఆకాశం వైపు ఎదురు చూపులు చూస్తున్నారు. మండల రైతాంగం పంట కోసం ఆరాటం పడు తుండగా మరికొంతమంది బ్రతుకు తెరువు కోసం పోరాటం చేస్తూనే ఉన్నారు. వరుణుడు కరుణించక పోవడం సూర్యుడు తన ప్రతాపాన్ని తగ్గించకపోవడం చూస్తే ఈ ఏడాది వరి పంట పూర్తిగా దెబ్బతినే పరిస్థితి నెలకొనడంతో ప్రభుత్వం వేపాడ ప్రాంతాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మండల రైతాంగం కోరుతోంది.

దళితులపై దాడులు చేస్తే సహించేది లేదు

డి హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జె.వి ప్రభాకర్

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : శనివారం దళిత హక్కుల పోరాట సమితి విజయనగరం మన్యం జిల్లాల విస్తృతస్థాయి సమావేశాన్ని స్థానిక అమర్‌భవన్ లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జె.వి ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహాసభ లు నవంబర్ నెల చివర్లో జరగనున్న నేపథ్యంలో రెండు జిల్లాల మహాసభలను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో దేశంలో దళితులపై జరుగుతున్న దాడులపై ఈ మహా సభల్లో చర్చించి సరైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో పద్మనాభం మండలంలో దళితుడు కోడి ఎత్తుకొని పోయాడని విచారణ నిమిత్తం పోలీస్‌స్టేషన్కు పిలిపించి కాళ్లు విరగ్గొట్టిన నేపథ్యంలో డిహెచ్‌పిఎస్ పోరాట ఫలితంగా కానిస్టేబుల్, ఎస్సైలను సస్పెండ్ చేయడంతో పాటు బాధితులకు పదివేల రూపాయలు నష్టపరిహారం కూడా ఇప్పించడం జరిగిందన్నారు. ఇదే విధంగా రాష్ట్రంలో ఎక్కడైనా దళితులపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. నేటికీ దళితులపై విపరీతమైన దాడులు జరగడం చాలా బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి %జఃశీఎఐఱ% రమణ, డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ముత్యాలు మాస్టారు నిర్మాణ బాధ్యులు అలమండ ఆనందరావు గౌరవ అధ్యక్షులు అంబేద్కర్ అశోక్ , మన్యం జిల్లా టి జీవన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతలవి డ్రామాలు : మంత్రి బొత్స

విశాలాంధ్ర-విజయనగరం : చంద్రబాబు నాయుడు ఆరోగ్య విషయంలో కొత్త డ్రామాకు తెరలీశారని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. టిడిపి నాయకులు, చంద్రబాబు నాయుడి వందిమాగదులూ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారన్నారు. విజయ నగరంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రిమాండ్‌లో వున్నవారికి. ఆరోగ్యపరమైన ఇబ్బందులున్నా, అసౌకర్యమున్నా కోర్టుకు విన్నవించుకుంటే, న్యాయస్థానం ఆదేశాల మేరకు అధికారులు పనిచేస్తారన్నారు. టిడిపి తప్పు జరగలేదని చెప్పడం లేదన్నారు. చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేసే కాలం చెల్లిందన్నారు. అశోక్ గజపతిరాజు రాజు చంద్రబాబు నాయుడు ని పరామర్శించకుండా ఆయన కుటుంబ సభ్యుల పరామర్శకు వెళ్లారనీ, పేపర్ లో ఫొటోలు చూస్తే బాధను వ్యక్తం చేస్తున్న తీరు కనిపించలేదన్నారు. చంద్రబాబుని విడిచిపెట్టాలంటూ తనకు ఒక వ్యక్తి ఫోన్ చేశాడనీ, ఆ సమాచారం మీడియా రావడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఆరోగ్యపరమైన ఇబ్బందులుంటే చంద్రబాబు నాయుడీ కోర్టు దృష్టికి ఎందుకు తీసుకువెళ్లడం లేదని ప్రశ్నించారు. టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు ఆరోగ్య విషయంలో మూడు రోజులుగా డ్రామాలు నడుతున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుతో సామాన్యులపై భారాలు

వామపక్ష ప్రజా సంఘాల ఐక్యవేదిక

విశాలాంధ్ర-బొబ్బిలి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద మధ్యతరగతి ప్రజలపై అధిక ధరలు విద్యుత్ చార్జీల పెంపుతో సామాన్యులపై భారాలు పడుతున్నాయని వామపక్ష ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీలు పెంపుకు వ్యతిరేకంగా వామపక్షాలు ఆధ్వర్యంలో శనివారం బృందావనం ఫంక్షన్ హాల్లో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, సీపీఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఎం.గోపాలం,ముస్లిం మైనారిటీ సంఘం నాయకులు జాఫర్ మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంపుతో సామాన్యులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. గతంలో వాడిన విద్యుత్‌కు అనేక రూపాలలో ఇప్పుడు వివిధ చార్జీలు రూపంలో వసూలు చేయడం దుర్మార్గమన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ సోమవారం ఎన్టీఆర్ బొమ్మ జంక్షన్ వద్ద నిరసన చేపడతామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.గోపాలం, పట్టణ కళాసీ సంఘం అధ్యక్షులు బి.అప్పలస్వామి, ప్రజా సంఘాల నాయకులు చంద్ర, ఎన్నాబాబు, తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల: విద్యుత్ ఛార్జీల పెంపుతో సామాన్యులు అవస్థలు పడుతున్నారని వామపక్ష నాయకులు పేర్కొన్నారు. నెల్లిమర్ల మొయిద జంక్షన్ లో సిపిఐ, సిపిఎం, సిపిఎం ఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు, సిపిఎం నాయకులు కిల్లంపల్లి రామారావు, సిపిఎం ఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కాళ్ల అప్పలసూరి మాట్లాడారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె రాములప్పడు, అలజింగి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

20న మినీ జాబ్ మేళా

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఈ నెల 20న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా ఇంటర్ డిగ్రీ , డిప్లమో చదువుకొని వయస్సు 18 నిండి 25 ఏళ్ల మధ్య ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయికుమార్ తెలిపారు.ఈ యొక్క మినీ జాబ్ మేళకు ఎంఎస్ఎన్ లేబరేటరీ, భారత్ ఫైనాన్స్ లిమిటెడ్ హెచ్ ఎల్ మాండో, ఆనంద ఆటోమేటిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధులు హాజరయ్యి అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలో ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు.కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ మరియు యువకులకు తమ వివరములను ఏపీ ఎస్ ఎస్ డి సి వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమే,ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్,1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు డ్రైవ్ జరుగు ప్రదేశంలో హాజరు కావాలని కోరారు. వివరములకు 6305110947, 6303493720 నందు సంప్రదించాలన్నారు.

ప్రతీ గిరిజన గ్రామానికి తాగునీటి సదుపాయం

ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: నియోజక వర్గంలోని ప్రతి గిరిజన గ్రామానికి ఇంటింటి కొళాయిల ద్వారా త్రాగునీటి సదుపాయం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగి. జోగారావు అన్నారు. శనివారం మండలంలోని మరికి గ్రామంలో 15 లక్షల రూపాయల నిధులతో 20కీఎల్ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఇంటి ఇంటి కుళాయిలు నిర్మాణం చేయడంతో పాటు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణం కొరకు ఈరోజు శంఖుస్థాపన నిర్వహించడం జరిగినదని అతి త్వరలో వీటి నిర్మాణం సహితం పూర్తి చేసి వచ్చే సంక్రాంతికి ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమాలలో మండల వైస్ ఎంపీపీ బి రవికుమార్, జెడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, జిల్లా పార్టీ జనరల్ సెక్రెటరీ వి గురురాజు, అత్మ చైర్మన్ వై తిరుపతి రావు, సర్పంచ్ హెచ్ గంగ, రాజు, సీనియర్ నాయకులు గవర రమేష్, రాగాల సోమశేఖర్, గవర గుంపస్వామి, బి త్రినాథ, డి శ్రీనివాసరావు, బి దుర్గారావు, ఇతర వైసీపీ నాయకులు, అర్డబ్ల్యుఎస్ అధికారులు వాలంటీర్లు పాల్గొన్నారు.

వైసీపీ అరాచక పాలనలో విసుగు చెంది టిడిపిలో భారీ చేరిక



విశాలాంధ్ర-మక్కువ: మక్కువ మండలం తూరుమావిడి పంచాయితీలో వైసిపి జగన్ ప్రభుత్వ అరాచక పాలనలో విసుగుచెందిన మక్కువ మండలం చప్పబుచ్చింపేట పంచాయతీ గున్నికొండవలస గ్రామంలో గ్రామ పెద్దలు వైసీపీ నుండి టీడీపీలోకి 20 కుటుంబాలు, మోసూరు వలస నుండి బేటుకూరి రామారావు, సోముల రామ్మూర్తి, జన్ని రామ్మూర్తి మరియు గ్రామ పెద్దలు 50 కుటుంబాలు, మూకవలస నుండి కర్రా లక్ష్మమ్మ, కర్రా కృష్ణ, శ్రీను మరియు గ్రామ పెద్దలు 35 కుటుంబాలు మండల అధ్యక్షులు గుళ్ల వేణుగోపాల్ నాయుడు మావుడి ప్రసాద్ నాయుడు తవిటి నాయుడు డాక్టర్ మల్లేశ్వరరావు బొంగు వాసుదేవరావు మచ్చ గోదావరి పోలిట్ బ్యూరో గుమ్మడి సంధ్యారాణి సమక్షంలో పలువురు టీడీపీలో చేరారు.

టీకా నిర్వహణలో నియమాలు ఖచ్చితంగా పాటించాలి : డిఐఒ

విశాలాంధ్ర-బెలగాం: వ్యాధినిరోధక టీకా నిర్వహణలో నిర్దేశించిన నియమాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన ఇరవై వార్డు(ఎస్.ఎన్.పి కాలనీ)లో టీకా కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. సూచించబడిన మార్గదర్శకాలను ఏ మేరకు అమలు చేస్తున్నారో పరిశీలించారు. శనివారం టీకా వేయాల్సిన పిల్లలు, గర్భిణీలు ఎంతమంది వారి వివరాలు, గడువు తేదీలు, టీకా కేంద్రంలో ఉంచబడిన వ్యాక్సిన్ క్యారియర్ లో ఉన్న వ్యాక్సిన్ శీతోష్ణస్థితి, అత్యవసర మందుల కిట్ (ఎఈఎఫ్ఐ కిట్), సిరంజీలు, హబ్ కట్టర్ పరిశీలించారు. టీకా వేసే ముందు పిల్లలు, గర్భిణీల ఆరోగ్యస్థితి గమనించాలన్నారు. ముందుగా నోటి ద్వారా వేయాల్సిన టీకా తర్వాత ఇంజెక్షన్ ద్వారా వేయాల్సిన టీకా వేయాలన్నారు. టీకాలు పూర్తైన తర్వాత వారిని టీకా కేంద్రంలోనే కొద్ది సమయం ఉంచి పర్యవేక్షణ చేయాలన్నారు. వేస్తున్న ప్రతీ టీకా ఆవశ్యకతను తల్లిదండ్రులకు వివరించాలన్నారు. వివరాలన్నీ యూవిన్, ఆర్సిహెచ్ పోర్టల్స్ లో ఆన్లైన్ నమోదు చేయాలన్నారు. పట్టణ శివార్లలో తాత్కాలిక జీవనం, వలస జీవనం గడిపే వారిని సందర్శించాలని అక్కడ టీకాలు పొందని పిల్లలు, గర్భిణీలను గుర్తిస్తే వెంటనే టీకాలు వేయాలని ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు పుష్ప, జయగౌడ్, ఏఎన్ఎం సావిత్రి, అంగన్వాడీ సిబ్బంది బి. జ్యోతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో భర్త మృతి, భార్యకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-బెలగాం : రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెందగా భార్యకు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు వివరాలివి. పార్వతీపురం వైకేఎం కాలనీ బాలాజీ నగర్ కు చెందిన కైంకర్యం అప్పారావు(63) తన భార్య లక్ష్మితో కలసి కన్యకాపరమేశ్వరి గుడికి వెళ్ళి దర్శనం చేసుకొని తిరిగి బాలాజీ నగర్ కి మోటార్ సైకిల్ పై వస్తుండగా మార్గమధ్యలో వైకేఎం కాలనీ ఎస్పీ కార్యాలయం కూడలి ముందు ఎదురుగా కొత్త మోటార్ సైకిల్ తో వస్తున్న ఇద్దరు యువకులు ఈ వీరి బైక్‌ను ఢీ కొట్టారు. ఈ సంఘటనలో భార్యా భర్తలిద్దరికీ తీవ్ర గాయలయ్యాయి. మోటార్ సైకిల్ వెనుక కూర్చున్న యువకుడు నవరాపు రవీంద్రనాథ్ ఠాగూర్ కి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఆటోలో వారిని పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. అప్పారావు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నం కెజిహెచ్ కి రిఫర్ చేశారు. విశాఖపట్నం తీసుకుని వెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పార్వతీపురం జిల్లా ఆసుపత్రి మార్చ్యురీకి తరలించారు. పట్టణ పోలీసు స్టేషన్ ఎస్ఐ దినకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు, మోటార్ సైకిల్ ను, రవీంద్రనాథ్ ఠాగూర్ తీసుకున్నట్లు తెలిపారు. ఢీ కొట్టిన యువకుడు పరారీలో ఉన్నాడు.

చంద్రబాబును తక్షణం విడుదల చేయాలి : టీడీపీ

విశాలాంధ్ర-పార్వతీపురం: మచ్చలేని నాయకుడు,టీడీపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుకు సంఘీభావాన్ని రోజు రోజుకి తెలియజేసే అభిమానులు, కార్యకర్తలు పెరుగుతూ ఆయనకు త్వరగా జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నట్లు నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్‌చంద్ర, మాజీ ఎమ్మెల్సీ జగదీష్ లు తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ బాబుకు తక్షణం బెయిల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వారితో పాటు టీడీపీ నేతలు బార్నాల సీతారాం, గొట్టాపు వెంకటనాయుడు, కొల్లి తిరుపతిరావు, పెంకి వేణుగోపాల్,బాబ్జి,రౌతు వేణుగోపాల్, గుంట్రెడ్డి రవికుమార్, దొగ్గ మోహన్, పిఎస్ఎన్,బోను దేవిచంద్రమౌళి, డాక్టరు భానుప్రసాద్, కోలా వెంకటరావు,కోల మధుసూదన్ రావు,కోల సరిత,బడే గౌరునాయుడు, పాలకొండ రాజశేఖర్, హనుమంత శంకర్రావు,మరిశర్ల కార్తీక్ నాయుడు, కెంగువ ప్రదీప్ కుమార్,చంద్రక దేశాలు, గేదెల రామారావు, రాగోలు సురేష్, గొరజాన చంద్రమౌళి, యాండ్రాపు చినరామినాయుడు, కోరాడ నారాయణరావు, అక్కేని శివ,రెడ్డి శివ, వడ్డీ చంటి, సాల హరి, డి. భానుప్రసాద్, బుడితి శ్రీనివాసరావు, సబ్బాన శ్రీను,రెడ్డి సింహాచలం తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబు కు నాణ్యమైన వైద్యం అందించాలి

కోలా రంజిత్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి

విశాలాంధ్ర-కురుపాం: నారా చంద్రబాబు నాయు దు ఆరోగ్యం ప్రమాద కరంగా ఉందని నాణ్య మైన వైద్యం అందించేలా కోర్టు రాజమండ్రి జైలు అది కారుల కు తగిన సూచనలు చేయాలని, అలాగే హౌస్ అరెస్టు ను రిమాండ్ గా పరిగనించాలనీ రాష్ట్ర తెలుగు యువత అదికార ప్రతినిధి ,మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్ కోరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ .ఈ జగన్మోహన్ రెడ్డి సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి బాబు ఆరోగ్యం గురించి హేళనగా మాట్లాడడం వారి సంస్కార హీనతను తెలియజేస్తుంది .సజ్జల కనుసైగతో పనిచేస్తున్న పోలీస్ యంత్రాంగంపై మాకు నమ్మకం లేదు.రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగాన్ని తన గుప్పెట్లో పెట్టుకొని చంద్రబాబు గారిని ప్రజలకు దూరంచేయాలని కుట్ర చేస్తోంది .సుప్రీంకోర్టు లో కేసు జరుగుతున్నందున చంద్రబాబు గారి ఆరోగ్య కార ణాల రీత్యా తక్షణమే ఆయనను మల్టీ స్పెషలిటీ హాస్పిటల్లో వైద్య పరీక్షలు నిర్వహించి ,హౌస్ రిమాండ్ కు అనుమతి ఇవ్వాల్సిందిగా సుప్రీం కోర్టును కోరుతున్నాం. అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా కలుగజేసు కొని ఆయనకు కేంద్ర ప్రభుత్వ భద్రతా వలయం జెడ్ క్యాటగిరి లో హౌస్ రిమాండ్ కు అనుమతించాలని డిమాండ్ చేసారు .ఈ కార్యక్రమంలో కురూపం మండల కన్వీనర్ కొండయ్యల్ల, ఎస్టీ సెల్ ప్రతినిధి కృష్ణబాబు, కురుపాం అసెంబ్లీ యువత కార్యదర్శి అరిక సాయి, కలిశెట్టి శ్రీను, వెంకటరమణ, చంటి, భూషణ, నాయకులు పాల్గొన్నారు.

కృష్ణరాయపురంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని కృష్ణ రాయ పురం గ్రామ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా 8లక్షలను ఎమ్మెల్యే జోగారావు కేటాయించగా సర్పంచ్ గునుపూరు అన్నంనాయుడు, గ్రామ పెద్దలు కలిసి శంకుస్థాపన చేశారు తెలిపారు. సీసీ డ్రైయిన్లు, సీసీ రోడ్లు నిర్మాణం చేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ రెడ్డి అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే జోగారావు ఆశీస్సులతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను చేస్తున్నట్లు సర్పంచి అన్నంనాయుడు చెప్పారు.

భారత్-పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్‌కై పెద్ద స్క్రీన్ ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే జోగారావు

టీమ్ ఇండియా విజయంపై అభిమానులతో కలసి కోలాహల సంబరాలు

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం. టౌన్/బెలగాం: శనివారం నాడు దాయాది దేశాలైన భారత్ పాకిస్తాన్ మధ్య జరిగిన వన్డే అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ కోసం పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావు నాలుగు రోడ్ల కూడలిలో పట్టణ క్రీడా అభిమానుల కోసం ప్రత్యేకంగా పెద్ద స్క్రీన్ ఉండే టీవీను ఏర్పాటు చేశారు. రెండోపూట జరిగిన ఇండియా బ్యాటింగ్ ను ఆయన అక్కడే ఉండి చూసారు. ఏడు వికెట్లు తేడాతో భారత్ విజయం సాధించడం అక్కడ అభిమానులతో కలసి విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. రానున్న 2024ఎన్నికలలో కూడా ఇదే రీతిలో వైఎస్సార్సీపీ విజయపతాకం ఎగుర వేస్తుందని ఎమ్మెల్యే జోగారావు తెలిపారు. ఆయనతోపాటు రాజకీయ విశ్లేషకులు కోడిగుడ్ల రవికుమార్, వైఎస్సార్సీపీ నియోజక వర్గం నేతలు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా
సెలవుల పూట క్లాసులు నిర్వహించొద్దు
తగు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నేతల డిమాండ్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవులు పూట క్లాసులు నిర్వహించొద్దని, ఒకవేళ నిబంధనలు అతిక్రమించిన స్కూల్స్, కాలేజీ యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి కె.రమేష్, మండల అధ్యక్షుడు రవి, మండల గర్ల్స్ కన్వీనర్ కళ్యాణి, జయ డిమాండ్ చేశారు. ఎస్.కోట పట్టణంలోని ఏవీఎన్ కాలేజీ యాజమాన్యంతో శనివారం మాట్లాడి ఎస్.ఎఫ్.ఐ నేతలు సెలవు ఇప్పించారు. ఈ సందర్భంగా మండల కమిటీ కార్యదర్శి రమేష్, అధ్యక్షుడు రవి, గర్ల్స్ కన్వీనర్ కళ్యాణి, జయ, సభ్యులు రాము, నాయుడు, చరణ్ తదితరులు మాట్లాడుతూ పట్టణంలో ఏవీఎన్, ఎస్వీఎన్, చైతన్య, విజ్ఞానజ్యోతి, ఆక్సుర్డ్, వరలక్ష్మి తదితర కాలేజీలు, స్కూళ్లను సందర్శించామని, సెలవుపూట క్లాసులు నిర్వహించకూడదని వారు తెలియజేసారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించండి
తహశీల్దార్ డి.శ్రీనివాసరావు పిలుపు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తహశీల్దార్ డి.శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో తహశీల్దార్, సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు పెద్దఎత్తున నాశనం కావటంతోనే వాతావరణంలో అతివృష్టి, అనావృష్టి సంభవిస్తున్నాయని గుర్తు చేశారు. పర్యావరణ హితంతోనే మానవాళికి మేలు కలుగుతుందని, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో హెచ్డీటీ భరత్ కుమార్, రీసర్వే డీటీ కీర్తన, వీఆర్వో కన్నయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

గోల్డెన్ హార్ట్ ట్రస్ట్ మరో ఉదార సేవ
- మృతుడి కుటుంబానికి రూ. 10వేల ఆర్థికసాయం
- వేపాడ గ్రామస్తుల హర్షం

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రం వేపాడలోని గోల్డెన్ హార్ట్ ట్రస్ట్ సభ్యులు తమ ఉదార సేవలను విస్తృత పరుస్తూ వస్తున్నారు. ఇప్పటికే అనేకమంది అభాగ్యులకు ఆర్థిక ఆసరా కల్పించిన సభ్యులు తాజాగా మరో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.వివరాల్లోకి వెలితే వేపాడకు చెందిన గూడుపు అప్పలరాజు పెయింటర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నెల 4వ తేదీన విశాఖలోని సీతమ్మధారలో కొత్తగా కడుతున్న గుడికి వాటరింగ్ చేస్తూ ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడగా తలకు పెద్ద గాయం తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. దాంతో భార్య ఇద్దరు పిల్లలు నిస్సహాయులుగా మిగిలిపోయారు. వారి దయనీయ పరిస్థితిని తెలుసుకున్న గోల్డెన్ హార్ట్ ట్రస్ట్ సభ్యులు తమ వంతు సాయంగా శనివారం రూ. 10వేల నగదును మృతుడు భార్యకు అందజేశారు. ట్రస్ట్ సభ్యుల సేవలను గాను గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు.

అండర్ 19 స్కూల్ గేమ్స్ లో ఎస్.కోట క్రీడాకారిణి ప్రతిభ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఈనెల 6, 7 తేదీలలో విజయనగరంలోని రాజీవ్ స్టేడియంలో నిర్వహించిన అండర్ 19 స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ బాలికల విభాగంలో శృంగవరపుకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎస్.కోట పట్టణానికి చెందిన బుత్తల నీలిమ జిల్లా జట్టులో స్థానం దక్కించుకుందని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వి.కృష్ణమూర్తి శనివారం తెలిపారు. ఈనెల 23, 24, 25 తేదీలలో పశ్చిమ గోదావరిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ క్రీడలకు నీలిమ ఎంపిక కావడం పట్ల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, కోచ్ అల్లి తాతబాబు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో కూడా నీలిమ రాణించాలని ఆకాంక్షించారు.

మలబార్ గోల్డ్ & డైమండ్స్ లో నెక్లెస్ మేళ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో ఉన్న మలబార్ గోల్డ్ & డైమండ్స్ షోరూంలో నెక్లెస్ మేళ ను మేనేజ్మెంట్ రెహమాన్, సురేష్ కుమార్, టీం సభ్యులు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో భాగంగా ప్రత్యేకమైన నెక్లెస్ లను ప్రదర్శిస్తుంది. ఈ ఆభరణాల అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడిన నగిషీ చెక్కిన తయారీ చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకత నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు మలబార్ గోల్డ్ %౬% డైమండ్స్ లో నెక్లెస్ మేళ, అక్టోబర్ 14 నుండి 22 అక్టోబర్ 2023, వరకు జరుపుకుంటుందన్నారు. ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా 22 క్యారెట్ల పాత బంగారు నగల మార్పిడి పై 0% తగ్గింపు. ఈ పరిమిత కాలపు ఆఫరులను ప్రదర్శనలో అద్భుతమైన బంగారు రత్నాల మరియు వజ్రాలతో కూడిన నెక్లెస్ ఆభరణాల విస్తృత శ్రేణిలో అభిరుచి తెలిపారు. మలబార్ గోల్డ్ & డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 10 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టీ, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యు ఐ డి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఏ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందన్నారు ప్రజలందరూ దయచేసి ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలి అని తెలిపారు.

చంద్రబాబు ఆరోగ్య విషయంలో టీడీపీ అవాస్తవాలు ప్రచారం
జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్యంపై తెలుగుదేశం నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని విజయనగరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు.జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారంఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు..జైలు శాఖ డిఐజి చంద్రబాబు నాయుడు రిమాండ్ మొదటి రోజు నుంచి నేటి వరకు హెల్త్ బులెటిన్ విడుదల చేశారని కానీ తెలుగుదేశం శ్రేణులు ప్రజలను తప్పుద్రోవ పట్టించి వారి సానుభూతి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు ఆరోగ్యంపై ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని.. చంద్రబాబు ఒక్కరి ఆరోగ్యమే కాకుండా రాష్ట్రంలో ప్రజలందరి ఆరోగ్యంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతి గడపకి వైద్యులను పంపించి జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ ఒక్కరిపైన వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలకి ఎప్పుడూ పాల్పడరని, చంద్రబాబు నాయుడు అరెస్టు పూర్తిగా చట్టపరంగా జరిగిందని ఈనాటి వరకు ఏ టీడీపీ నాయకుడు చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ లో అవినీతి చేయలేదని ఏళ్ళద కోర్టులో కూడా చెప్పట్లేదని కేవలం 17 ఏ వర్తించదనే తమ వాదన వినిపిస్తున్నారని ఏదో ఒక విధంగా ప్రజల సానుభూతి పొందాలని చంద్రబాబు నాయుడు అనారోగ్యంగా ఉన్నారనే నాటకానికి తెరలేపారని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే కంబాల జోగులు, శాసనమండలి సభ్యులు ఇందుకూరి రఘురాజు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ఉజ్వల భవిష్యత్
కేంద్ర మంత్రి నారాయణ స్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకుంటుందని కేంద్రమంత్రి నారాయణస్వామి అన్నారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్) అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం లో కేంద్ర సామాజిక న్యాయ సాధికారత శాఖ సహాయ మంత్రి వర్యులు ఏ నారాయణ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం పురోగతి సాధిస్తుందని, ఉజ్వల భవిష్యత్ దిశగా దేశ నిర్మాణం జరుగుతుందన్నారు. కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాలని దిశా నిర్దేశం చేసారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కేవలం బీజేపీ కే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్ , రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటగిరి నారాయణరావు, కుసుమంచి సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శ్రీను, జిల్లా పదాధి కారులు, అసెంబ్లీ కన్వీనర్ లు, వివిధ మోర్చాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండగుళ్లుని సందర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర
గుడి సమస్యలను ఏకరువు పెట్టిన స్థానిక బీజేపీ నేతలు

విశాలాంధ్ర-వేపాడ:-భారతీయ జనతా పార్టీ వేపాడ మండల అధ్యక్షుడు గోకాడ మహేష్ ఆధ్వర్యంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మండలంలో ప్రసిద్ధి గాంచిన కొండగుడిని (కొండ గుళ్ళు)శనివారం సందర్శించారు. ఆలయ పరిసరాల్లో ఉండే కొండపై గల కొండ గుడి మెట్లన్నీ పరిశీలించి మంత్ర ముగ్ద లయ్యారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నేతలు అక్కడి సమస్యలను ఏకరువు పెట్టారు.బీజేపీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రాచీనమైనటువంటి కొండ గుడి దేవస్థానం రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖకు చెంది ఉండి కూడా దేవాలయానికి కనీస అవసరాలైన దీప ధూప నైవేద్యాలకు దేవాలయ పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ఎటువంటి సహాయ సహకారాలు అందించకపోవడం బాధాకరమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. మండలంలో చుట్టుపక్కల సుమారు పది పంచాయతీల ప్రజలందరూ కూడా ఈ యొక్క దేవాలయం వద్దకు వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఇక్కడ ఉన్నటువంటి కొలను కూడా శు ద్రపరిచే పరిస్థితి లేదని ఇక్కడ ఉన్నటువంటి పరిస్థితులను ప్రత్యక్షంగా చూసి దేవాలయం యొక్క అభివృద్ధికి తగు చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామన్నారు. ప్రత్యేకంగా మండల బీజేపీ అధ్యక్షుడు గోకాడ మహేష్ పిలుపుమేరకు ఇక్కడకు రావడం జరిగిందని, పురాతనమైన ప్రజలందరికీ ఎంతో నమ్మకమైన దేవాలయం అభివృద్ధి కొరకు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాబీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీరంగం దానేష్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉమ్మడి సుజాత గ్రామ పెద్ద అప్పన్న దేవాలయ పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

సింగరాయిలో కషాయాల తయారీపై శిక్షణ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని పాటూరు యూనిట్ సింగరాయి గ్రామంలో వరి పంటలో వచ్చిన పురుగులను తెగుళ్ళ నివారణకు కషాయాల తయారీపై శనివారం ప్రకృతి వ్యవసాయ విభాగం ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యమ్ ని ఆర్ పి ఈశ్వరమ్మ మాట్లాడుతూ రైతులు వరి పంటలో వచ్చిన తెగుళ్ళ పురుగులను చూసి కంగారు పడవలసిన అవసరం లేదని వాటి నివారణకు పలు రకాల కషాయాలు వాడడం వలన వాటిని పూర్తిస్థాయిలో నివారించి పంటను రక్షించి అధిక దిగుబడులు పొందడంతో పాటు ఆరోగ్యకరమైన పంటను రైతులు పొందవచ్చన్నారు . ముందుగా రైతులు తన పంటకు వచ్చిన తెగుళ్ళు,పురుగులను గుర్తించి అవగాహన లేకుండా రసాయనిక ఎరువులు వాడినట్లయితే నివారణ జరగకపోగా నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా అవసరమైన కషాయాలను తయారుచేసి వాడడం వలన ఎటువంటి హాని జరగకుండా పూర్తి స్థాయిలో నివారణ అవుతుందని అదేవిధంగా పంటను పూర్తిగా రక్షించుకోవచ్చన్నారు. రైతులు అందరివద్ద పలువిధ కషాయం ఉన్నట్లయితే అన్నిరకాల తెగుళ్ళను నివారణకు పురుగుల నివారణకు పోషకాలు అందించడంలోను సంజీవనిలా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి లు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో యువతకు ప్రాధాన్యం
వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జి. ఈశ్వర్ కౌశిక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్రంలో యువతకు మంచి భవిష్యత్తు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జి.ఈశ్వర్ కౌశిక్ అన్నారు. నగరంలోని 22, 44వ డివిజన్ల పరిధిలో విద్యార్థి, యువజన విభాగ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా మధ్యనే ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతున్న నేత మా శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి అని తెలిపారు. విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ప్రోత్సాహం అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా తాను ఉన్నా అన్న భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. గతానికి, ఇప్పటికి నగరం ఎలా అభివృద్ధి చెందిందో ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. రాష్ట్రంలో అటు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఇటు నియోజకవర్గంలో కోలగట్ల వీరభద్ర స్వామి అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యమిస్తూ ప్రజారంజకంగా పాలన చేస్తున్నారని.. మనమంతా వారికి మరో మారు అండగా నిలవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ కార్పొరేటర్లు, విద్యార్థి, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుకి జైలులో సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందులు పెడతారా?
కరపత్రాల పంపిణీ లో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత

విశాలాంధ్ర-శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా జైలులో సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందులు పెడతారా? అని శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆవేదన వ్యక్తంచేశారు. శృంగవరపుకోట మండలం పోతనాపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి ఇంటింటికి వెళ్ళి మాజీ ఎమ్మెల్యే, నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోళ్ళ లలిత కుమారి మాట్లాడుతూ 40 ఏళ్లకు పైగా రాజకీయ జీవితం,14 ఏళ్ళ సీఎంగా పనిచేసిన వ్యక్తిని అన్యాయంగా అరెస్టుచేయడమే కాక, కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను వేడుకొని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. ఈ నాలుగేళ్లలో సంక్షేమం మాని, అభివృద్ధిని పక్కన పెట్టేసి, అక్రమ కేసులు తప్ప వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవాచేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ భావిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్షం హోదా కూడా రాకుండా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందన్నారు. న్యాయం చంద్రబాబు వైపే ఉందని మా అధినేత కడిగిన ముత్యంలా బయ టకు వస్తారని అన్నారు. వైకాపా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా సైకో పోవాలి... సైకిల్ రావాలి... అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, జెడ్పీటీసీ అభ్యర్థి భీశెట్టి అరుణ, పోతనాపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కునిరెడ్డి శ్రీ రాములు (రాము), కిలపర్తి ముత్యాల నాయుడు (తెలుగు యువత), గుమ్మడి గణేష్ (టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు), కునిరెడ్డి బంగారు నాయుడు, వార్డ్ మెంబర్స్ పూడి లక్ష్మి, పైల శ్రీను, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు అనకాపల్లి చెల్లయ్య, కాపు గంటి వాసు, వార్డ్ మెంబర్ పెదగాద రాజు, భోగంగి జ్యోతి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు, మహిళలు పాల్గొన్నారు.

నేటి నుంచి ఓం మందిరంలో కోటి కుంకుమార్చన
కన్వీనర్ జి సన్యాసినాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నేటి నుంచి పట్టణంలో సాయినాథ్ కాలనీలో ఉన్న ఓం మందిరంలో కోటి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఓం మందిరం కన్వీనర్ జి సన్యాసినాయుడు తెలిపారు శనివారం సత్యసాయి సేవా సమితి ఓం మందిరంలో దీనికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్య సాయి 98వ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా దేవీ నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా దేవీ నవరాత్రుల ఉత్సవాలను ఆదివారం నుండి ఈ నెల 24 వరకు ప్రతిరోజు కోటి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు ఆదివారం ముందుగా దుర్గాదేవి విగ్రహ కలశ స్థాపన నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజు దేవాలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కావున జిల్లాలో ఉన్న భక్తులంతా ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో సేవాదళ్ ఇంచార్జ్ ఎన్ అనిత దేవి కెల రమణ పైడి శ్రీనివాసరావు సిహెచ్ రామారావు కె మదన్మోహన్ బి శ్రావణి తదితరులు పాల్గొన్నారు

పేదలకు చీరలు పంపిణీ..

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణంలోని కాపువీధి శ్రీబాల గణపతి 42వ మహోత్సవాల్లో భాగంగా 150మంది పేదలకు చీరల పంపిణీ కమిటీ సభ్యులు చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ పెద్దలు వాకాడ నరేష్ దొర, వాకాడ చినబాబు, వాకాడ బాబు, వాకాడ మురళి తదితరులు మాట్లాడుతూ పెద్దలు, కాపువీధి మహిళలు అందజేస్తున్న సహకారంతో 42ఏళ్లుగా శ్రీవినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

ఆకట్టుకున్న అనుపు మహోత్సవం..

కాపువీధిలో ప్రతిష్ఠించిన సిద్ది వినాయక అనుపు మహోత్సవాన్ని శ్రీబాల గణపతి అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. 13 అడుగుల వినాయక విగ్రహాన్ని ట్రాలీపై పెట్టి గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించారు. ఏర్పాటు చేసిన పలు వేషధారణలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

నిబంధనలకు విరుద్ధంగా దసరా సెలవుల్లో తరగతులు నిర్వహించడం సరికాదు
ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక, ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఏ.పి.టి.ఎఫ్ 257 కార్యాలయంలో డి.శ్యామ్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యాశాఖ నుండి ఎటువంటి ఆదేశాలు లేనప్పటికీ కొన్ని పాఠశాలల్లో దసరా సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించడం సరైన పద్ధతి కాదన్నారు వెంటనే పాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు నిలుపుదల చేయాలన్నారు లేకుంటే పాఠశాలలపై బాలల హక్కుల కమిషన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ 257 నాయకులు షేక్.ఛలాలిబాబు,పి.శ్రీనివాసరావు ఎస్ టి యు నాయకులు వై.అప్పారావు, ఏ పి పి టి ఏ నాయకులు రమణ, పాల్గొన్నారు.

పిఎస్ఎన్ చారిటీ వితరణ

విశాలాంధ్ర-భోగాపురం: రామచంద్ర పేట ఉన్నత పాఠశాలలో ఈ మధ్య జరిగిన వివిధ క్రీడా పోటీల్లో పాల్గొని జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులకు పి ఎస్ యెన్ చారిటీస్ ఆధ్వర్యంలో డ్రెస్ కిట్లను అందించింది. పి ఎస్ యెన్ చారిటీ ప్రతినిధి , ప్రస్తుతం అదే పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న పడాల చంద్ర శేఖర్ పి ఎస్ యెన్ చారిటీ తరపున విద్యార్థులకు డ్రెస్ కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీతానగరం మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలో గల స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) నూతన కార్యవర్గంను ఎన్నిక జిల్లా పరిశీలకులు భాస్కరరావు అధ్యక్షులో శనివారం నిర్వహించారు. మండల గౌరవాధ్యక్షులుగా తీక్ష్ణ మధుసూదనరావు, అధ్యక్షులుగా పల్లి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శిగా బొత్స ప్రసాదరావు , సహాధ్యక్షులుగా తెర్లి అప్పలనాయుడు, కూనల్క్కి, మండల కోశాధికారిగా డి.వి.రమణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎన్నిక అనంతరం మండల విద్యాశాఖాధికారిని నూతన కార్య వర్గం మర్యాదపూర్వకంగా కలిసి పలుసమస్యలపై ప్రస్తావించి పరిష్కారం చేయాలని కోరారు. నూతన కార్య వర్గాన్ని ఎంఈఓ సూరిదేముడు, మువ్వల వెంకట రమణలు, ఉపాధ్యాయులు అభినందించారు.

నాగభూషణంను పరామర్శ చేసిన టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అంటి పేట మాజీ సర్పంచ్ పైల నాగభూషణం కాలుకి గాయం కారణంగా శస్త్రచికిత్స చేయడం జరిగిందని సమాచారాన్ని తెలుసుకున్న టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ బోనెల విజయ చంద్ర శనివారం పరామర్శ చేశారు. ఆయనతో పాటు టీడీపీ నాయకులు కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాల్ నాయుడు, పెంట సత్యం నాయుడు, బొమ్మి లక్ష్మణ రెడ్డి సింహాచలం నాయుడు పాల్గొన్నారు.

గరే నందిగాంలో చైతన్యకర పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-భోగాపురం : మండలంలో గరే నందిగాం గ్రామంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నేపథ్యం లో మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారిని 73 సంవత్సరాల వయసులో అక్రమంగా అరెస్ట్ చేసి 34 రోజులుగా జైల్లో ఉంచడం చాలా దుర్మార్గం అని అన్నారు . ఈ వైసీపీ ప్రభుత్వం ఆయన ఆరోగ్యాన్ని క్షీణింపచేసి ఆయనని ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు. ఆయనకి ఏ విధమైన హానిజరిగిన సరే ఈ వైసీపీ ప్రభుత్వం బంగాళాఖాతంలో కలవడం తథ్యమని అన్నారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వం 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన ఆయనకి కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలకు మెచ్చి భారతదేశ మొత్తం ఆయనని కొనియాడుతున్నా ఈ దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వం ఆయనని హింసించడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీటీ ఇంచార్జ్ సూర్యతేజ మాస్టర్, ఉత్తాడ అప్పలసూరి, శ్రీనివాసు,నంద ముకుంద తదితరులు పాల్గొన్నారు.

పైడితల్లి అమ్మవారు జిల్లా వాసులను చల్లగా చూడాలి
ఆర్టీసీ జోనల్ చైర్పర్సన్ బంగారమ్మ



విశాలాంధ్ర-నెల్లిమర్ల: పైడితల్లి అమ్మవారు జిల్లా వాసులను చల్లగా చూడాలని ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ గదల బంగారమ్మ కోరారు. ఉత్తరాంధ్రుల కల్పవల్లి సిరుల తల్లి విజయనగరం పైడితల్లి అమ్మవారిని శనివారం ఆమె శనివారం దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా ఆమె అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి పసుపు కుంకుమలు సమర్పించారు. కాగా అమ్మవారి సిరిమాను ఉత్సవం తరలింపు సందర్భంగా జరజాపుపేటలో ఆదివారం భారీ ఎత్తున సమారాధన నిర్వహించనున్నారు. అలాగే సిరిమాను చెట్టు తరలింపు సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

11 రోజులు బదులుకు దసరా సెలవులు

విశాలాంధ్ర-వంగర: ఆంధ్రప్రదేశ్లో శనివారం అనగా ఈ నెల 14వ తేదీ నుండి ప్రభుత్వం విద్యార్థులకు దసరా సెలవులు ప్రకటించారు. ఈ మేరకు ప్రభుత్వ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబరు 14 నుండి అక్టోబర్ 24 తేదీ వరకూ ఈ దసరా సెలవులను ఖరారు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. అక్టోబర్ 25వ తేదీన తిరిగి తెరుచుకోనున్నాయి. ఈ మేరకుప్రభుత్వం షెడ్యూలు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ మొత్తంగా ఏపీలో స్కూళ్లకు 11 రోజుల పాటు దసరా సెలవులు ఇచ్చారు.

లెండిలో ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-డెంకాడ : జొన్నాడ లోని లెండి ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్లను ఆహ్వానించే సంప్రదాయంలో భాగంగా, ఈరోజు కళాశాల ఆవరణలో ఆనందోత్సాహాల మధ్య స్వాగత కార్యక్రమం జరిగింది. వివిధ విభాగాలైన ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ లలో వారి సీనియర్ విద్యార్థుల విడివిడిగా ఈ కార్యక్రమం చేపట్టారు. కంప్యూటర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ మరియు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాల సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హైదరాబాద్ కు చెందిన, ఐన్వెనియో సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ %ఊులా% తిరుమల రమేష్ నాయుడు మాట్లాడుతూ మంచి అభిరుచి తో ఇంజనీరింగ్ విద్యాభ్యాసం కొనసాగిస్తే మాంద్యం వచ్చినా అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా నైపుణ్యాలను పొందవచ్చన్నారు. అంతే కాకుండా ఇంజనీరింగ్ విద్యతో బాటు వివిధ నైపుణ్యాలను పెంపొందించే సర్టిఫికెట్ కోర్స్ లను అభ్యసించాలని అభిలషించారు. అందుకు లెండి కళాశాల లో అనువైన వాతావరణం కనిపిస్తుందని ప్రకటించారు. కంప్యూటర్ విభాగపు పూర్వ విద్యార్థులు పవన్, నిఖిల్ అతిథులుగా విచ్చేసి వారి అనుభవాలను పంచుకున్నారు. ఎలక్ట్రానిక్స్ విభాగం లో ముఖ్యఅతిథిగా గాయత్రీ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఎ.వి.సుభాష్, విజయానికి నిరంతరం నేర్చుకోవడం అవసరమని, విజయం సాధించడం ద్వారానే ఆనందం వస్తుందని అన్నారు. పూర్వ విద్యార్థి దినేష్, క్యాంపస్ లో మంచి అనుభవాన్ని పొందాల్సిన అవశ్యకతను వివరించారు. ఎలక్ట్రికల్ విభాగం లో ముఖ్య అతిథిగా సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎం. లక్ష్మణరావు, మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యం కోసం కృషి చేయాలని చెప్పారు వారితో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , %ఖ% కుమార్, విద్యా ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని పలికారు. పూర్వ విద్యార్థులు విజయ నగరం అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా పనిచేస్తున్న రిజ్వాన్ షరీఫ్ మరియు స్టీల్ ప్లాంట్ లో ఇంజనీర్ సాయిరాం పాల్గొని డిపార్ట్మెంట్ తో వారి అనుభవాలను విద్యార్థులకు వివరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన సైంటిస్ట్-ఎఫ్ డాక్టర్ వి. రామకృష్ణ సమాజానికి మెకానికల్ ఇంజనీర్ల అందిస్తున్న సేవలను వివరించారు. మొదలైన సంస్థలు యొక్క ప్రస్తుత రక్షణ పరిశోధన కార్యకలాపాలను, క్షిపణులు పనిచేసే విధానాన్ని వివరించి, అందులో మెకానికల్ ఇంజనీర్ల కీలక పాత్రను తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.రామారెడ్డి మాట్లాడుతూ ఇంజనీర్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో పాల్గొన్న వైస్ చైర్మన్ పి.శ్రీనివాసరావు, సెక్రటరీ %ఐ% కరస్పాండెంట్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ కళాశాలకు కొత్త విద్యార్థులను స్వాగతించే కార్యక్రమం మంచి సంప్రదాయమని, అందుకు కృషి చేసిన సీనియర్ విద్యార్థులను అభినందించారు. దీనిని కొనసాగించి లెండిలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సీనియర్ విద్యార్థులు నిర్వాహకులు అభినందించారు. తదనంతరం, సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి, మహిళా విముక్తి మరియు ఆనందాన్ని ప్రతిబింబించేలా కొనసాగాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.హరిబాబు తమ్మినేని, కె.వి.నరసింహం, ప్లేస్ మెంట్ డీన్ జి.ప్రకాశ్బాబు, విభాగాధిపతులు డా.రామారావు, డా.సుబ్బరామయ్య, డా.రాజేంద్ర, డా.ఎం.రాజుబాబు, డా వి. ప్రసాద్, జి.సతీష్, డా.సతీష్ పూజారి, డాక్టర్ పిడి శైలజ, పాల్గొన్నారు.

విశాలాంధ్ర

చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు

ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ డా.బివెంకటరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో ప్రదీప్ నగర వద్ద అక్టోబరు 10న ఒక మహిళ మెడలో మంగళ సూత్రం త్రెంపుకొని పోయిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లుగా ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ డాక్టర్ బి వెంకట్రావు తెలిపారు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రదీప్‌నగర్ లోని శారద అపార్టుమెంటులో వాచ్ వుమన్‌గా పనిచేస్తున్న ఉడిగల గౌరి అనే మహిళ అక్టోబరు 10న, సాయంత్రం 3-45 గంటల సమయంలో ఇస్త్రీ చేసిన బట్టలను దగ్గరలో ఉన్న ఇంటికి వెళ్ళి ఇచ్చేందుకుగాను వెళ్ళుతుండగా, గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిలుపై వచ్చి, మెడలో ఉన్న రెండు తులాల బంగారు పుస్తుల త్రాడును త్రెంపుకొని, మోటారు సైకిలుపై పరారైనట్లుగా విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు చేపట్టిన వన్ టౌన్ పోలీసులు ఫిర్యాదిని విచారణ చేసి, కొన్ని ఆధారాలను సేకరించారు. 1వ పట్టణ పోలీసు లకు రాబడిన సమాచారంపై విజయనగరం పట్టణం గూడ్సు షెడ్ వద్ద అక్టోబరు 13న వన్ టౌన్ ఎస్ఐ వి.అశోక్ కుమార్ మరియు సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టి, ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిలుపై వస్తుండగా అదుపులోకి తీసుకొని, విచారణ చేసారు. విచారణలోనిందితులు (ఎ-1) భీమిలి మండలం వలదపేట గ్రామానికి చెందిన కోనాడ రాంబాబు (28 సం.లు) (ఎ-2) విజయనగరం పట్టణం కమ్మవీధికి చెందిన బేతా లల్లూ (19 సం.లు) అనే ఇద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి చైన్ స్నాచింగుకు పాల్పడిన రెండు తులాల పుస్తుల త్రాడు, 4 కిలోల గంజాయి, ఒక మోటారు సైకిలును, ఒక హెల్మెట్ ను రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ కేసును చేధించుటలో వన్ టౌన్ ఎస్ఐ వి. అశోక్ కుమార్, హెచ్.సి. ఎం. అచ్చిరాజు, కానిస్టేబుళ్ల టి.శ్రీనివాస్, బి. శివ, బి. శంకరరావు, ఎన్.గౌరీ శంకర్ క్రియాశీలకంగా పని చేసారని, వారిని అభినందించారు. సమావేశంలో ఇన్స్పెక్టరు బి.వెంకటరావు, ఎస్ఐలు వి.అశోక్‌కుమార్,ఎస్. భాస్కరరావు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పరిపాలన తెచ్చిన నాయకుడు జగన్

గడపగడపకూ లో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-జామి: దేశంలో పరిపాలన అంటే ఎలా ఉండాలో, ప్రజల వద్దకే పరిపాలన అంటే ఏవిదంగా ఉంటుందో నిరూపించిన నాయకుడు మన ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి అని ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మడంలంలోని తానవరం గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం 277వరోజు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో మాట్లాడారు. దేశంలో ఏరాష్ట్రంలోనూ లేని విదంగా ఇంటి వద్దకే పింఛన్‌తోపాటు అనేక పథకాలను అందజేస్తున్నారని అన్నారు. గతంలో మాదిరిగా ప్రజలు ఎక్కడకు వెళ్ళకుండా ఇంటి వద్దనే ప్రభుత్వ లబ్ధిరి పొందుతున్నారన్నారు. రాష్ట్రంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ఎన్నికల కోసం కాదని, ప్రజలకు సంక్షేమ పథకాల అమలు ఏవిదంగా ఉందో తెలుసుకోవాలని మమ్మల్ని పంపిస్తున్నారన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే గడనగడపకూ కార్యక్రమంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జెడ్‌పిటిసి గొర్లె సరయు, మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్, జెసి ఎస్ ఛైర్మన్ సీరెడ్డి చంద్రునాయుడు, మం డల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కిలారి సూర్యారావు, సీనియర్ నేతలు పి. ఎర్నాయుడు, మజ్జి హరికృష్ణ, ఎస్. అప్పలరాజు, నారాయణ రావు, తహశీల్దార్ జి. హేమంత్ కుమార్, ఎంపిడివో ఎం.సతీష్, హౌసింగ్ ఎఇ వెంకట రావు, కార్యదర్శి సుజాత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బికేఎంయు జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే బీముడు, పి అప్పారావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) 15వ జాతీయ సభలో పాట్నాలో నవంబర్ 2 నుండి 5 వరకు జరుగు తున్నాయని ఈ మహాసభలకు వ్యవసాయ కార్మికులంతా హాజరుకావాలని బి కే ఎం యు జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కండిపల్లి భీముడు, పురం అప్పారావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక అమర్ భవన్ లో వీటికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాలతో సాధించుకున్న చట్టాలను కాపాడుకోవడానికి ప్రజలు వ్యవసాయ కూలీలు, దళితులు, ఆదివాసీలు ,మహిళలు,ముస్లిం మైనార్టీల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలుగా వ్యవసాయ కూలీలు పేదలు, ఉపాధి కూలీల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుందన్నారు .ఎన్నో ఏళ్లగా పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను ప్రస్తుతం నిర్వీర్యం చేశారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సాధించుకోవడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం ఈ పథకానికి ఏటా నిధులు తగ్గిస్తూ రకరకాల కొత్త నిబంధనలను పెట్టి ఉపాధి కూలీలకు పనులకు దూరం చేస్తుందన్నారు. విద్య, వైద్యం ,పక్కా గృహాలు ,ఆరోగ్య భద్రత, ఆహార భద్రత తదితర అంశాలపై ఈ మహాసభల్లో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సమితి సభ్యులు అలమండ ఆనందరావు జిల్లా కార్యవర్గ సభ్యులు కాళ్ళ కృష్ణ ,జిల్లా సమితి సభ్యులు భోగి సతీష్ ,కండి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా పరిశీలనపై దృష్టి పెట్టండి

విశాలాంధ్ర-సీతానగరం: తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులంతా ఓటరు జాబితా పరిశీలనపై దృష్టి పెట్టాలని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి బోనెల విజయచంద్ర తెలిపారు.సీతానగరం మండలంలోని అంటిపేటలో ఆయన మాట్లాడుతూ పార్టీఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో వాటర్ లిస్టు వెరిఫికేషన్ చేసుకోలని, పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారని తెలిపారు. ఆయనతో పాటు మండల టీడీపీ అధ్యక్ష,కార్యదర్శులు కొల్లి తిరుపతి రావు, రౌతు వేణుగోపాల నాయుడులు ఉన్నారు.ఇదిలా ఉండగా మండలంలో అన్ని గ్రామల టీడీపీ నాయకులు ఓటరు జాబితా పరిశీలన చేయాలని వారు కోరారు.

అమెరికాలో వైసిపి అభివృద్ధికి తెలుగువారు కృషి

ఎమ్మెల్సీ సురేష్ బాబు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: అమెరికాలోని తెలుగువారి వైసిపి అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు అన్నారు. డల్లాస్ నగరం ఫ్రిస్కోలో వైఎస్ఆర్ సిపి యుఎస్ఎ కమిటీ, వైఎస్ఆర్ సిపి డల్లాస్ సంయుక్తంగా శనివారం నిర్వహించిన మీట్ గ్రీట్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్ బాబు రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కోసం వివరించారు. రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. అలాగే పార్టీ కార్యక్రమాలు, పార్టీ కోసం చేయాల్సిన కృషిపై చర్చించారు.

విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో మెలగాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కిషోర్ మహంతి పిలుపునిచ్చారు. జాతీయ చదరంగ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని శనివారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో చెస్, వాలీబాల్, క్రికెట్, బాస్కెట్ బాల్ పోటీలను నిర్వహించారు. వీటికి జెఎన్టియు విజయనగరం, అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ అండ్ స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

విశాలాంధ్ర-గరివిడి: గరివిడి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ యాక్సిడెంట్లు ఎక్కువ అవ్వకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేయడం వారి పైన కేసులు బుక్ చేయడం వారిని కోర్ట్ లో ప్రవేశ పెట్టడం జరుగుతుంది అలాగే బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి వారిపై కూడా కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశ పెట్టడం జరుగుతుంది గరివిడి మండల ప్రజల అందరికీ విన్నపం ఏమనగా దయచేసి మద్యం సేవించి వాహనం నడపరాదు అలాగే బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించరాదు అని స్థానిక ఎస్ ఐ దామోదర్ రావు తెలిపారు.

చంద్రబాబుకి ఇబ్బంది పెడితే జైలు గోడలు బద్దలు కావడం ఖాయం...

తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షులు వేమలి చైతన్య బాబు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పార్లమెంట్ పార్టీ కార్యాల యంలో శనివారం తెలుగు యువత నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షులు వేమలి చైతన్యబాబు మాట్లాడుతూ విద్యార్థులకు, యువతకు ఉద్యోగాలు చేసుకోవడానికి అవసరమైన స్కిల్ కావాలని అందుకే ప్రపంచస్థాయి సంస్థ సిమెన్స్ తో కలసి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి, వాటి ద్వారా స్కిల్ అందించడాన్ని చూసి ఓర్వలేని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసు నమోదు చేయించారని అన్నారు. 2021 లో నమోదు అయిన కేసుని 2023 వరకు ఏం చేయకుండా, భవిష్యత్ గ్యారెంటీతో ప్రజల్లోకి వెళ్లి ప్రజలకు చంద్రబాబు నాయుడు మరింత దగ్గర అవుతున్నారన్న అక్కసుతో, రాజకీయ కక్షతో గత నెలలో అరెస్ట్ చేశారని అన్నారు. ఇన్ని రోజులు అయినా ఇప్పటికీ కోర్టుకు సరైనా ఆధారాలు సమర్పించలేదంటే అక్రమ కేసే అని ప్రజలు నిర్ణయించుకున్నారని , రాష్ట్ర ప్రజలంతా ఆయనకు మద్దతుగా ఉన్నారని అన్నారు. ఎంతో క్రమశిక్షణతో ఆహార నియమాలు పాటించే చంద్రబాబు జైలు వారిని గొంతెమ్మ కోరికలు కోరలేదని, వేడినీరు అడించమన్నా అందించకుండా వేదిస్తుండటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. జైల్లో కనీసం సౌకర్యాలు కల్పించకపోవడం వలనే ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడుతున్నారని, డీహైడ్రేషన్ కూడా వచ్చింది అంటే ఏ విధంగా ఇబ్బంది పెడుతున్నారో అర్థం అవుతుందని అన్నారు. ఆయనేం నేరం రుజువు కాబడిన వ్యక్తి కాదని, ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో రిమాండ్ లో ఉన్న వ్యక్తి అని, 14 యేళ్లు ప్రజలకు ముఖ్యమంత్రిగా సేవలు అందించిన వ్యక్తిని రాజకీయ కక్షతో ఇబ్బందులు పెట్టడం దారుణమని అన్నారు. ఆయన్ను ఆరోగ్యపరంగా ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందన్న విషయం తెలిసి ప్రజలు ఆందోళనలో ఉన్నారని, అయనకు ఇంకా ఇబ్బంది కలిగితే జైలు గోడలు కూడా బద్దలతాయని స్పష్టం చేశారు. పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గొలగాన సురేంద్ర మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బరువు 5 కేజీలు తగ్గితే, ఆయన గురించి సజ్జల రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ కేజీ పెరిగరని ఎద్దేవా చేయడం దారుణమని, అయన జైల్లో కి తూయడానికి ఎవరు అనుమతించారని ప్రశ్నించారు.రాష్ట్ర కార్యనిర్వహక మద్దిల ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధి లేక యువత రోడ్డున పడ్డారని, రాష్ట్రం అభివృద్ధి చేయడంమాని ఇలా తప్పుడు కేసులు పెట్టడం వలన రాష్ట్ర ప్రజలకు ఒరిగేదేమీ లేదని అన్నారు. త్వరలో రానున్న ఎన్నికల్లో యువతే ప్రభుత్వాన్ని గద్దె దించుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షులు వేమలి చైతన్యబాబు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గొలగాన సురేంద్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాగిరి పైడిరాజు, రాష్ట్ర కార్యనిర్వహక మద్దిల ప్రవీణ్, నియోజకవర్గ అధ్యక్షులు పెదిరెడ్ల సత్యన్నారాయణ, పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శిలు పాలూరి రాజినాయుడు, కర్రోతు రాజు, పార్లమెంట్ కార్యదర్శి గంగిరెడ్ల సురేష్, గొల్లు దేవుడుబాబు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని

షిర్డీసాయి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని, త్వరగా జైలు నుంచి విడుదల కావాలని ఎస్.కోటలోని పెదఖండేపల్లి దారిలో గల సాయిబాబా గుడిలో సాయిబాబా, ఆంజనేయస్వామికి మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగానే అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేశారని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ది చెప్పడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ పూజా కార్యక్రమాల్లో జడ్.పి.టి.సి అభ్యర్థి బీసెట్టి అరుణ, రాష్ట్ర ఐటిడిపి కార్యదర్శి చక్కా కిరణ్‌కుమార్, క్లస్టర్ ఇంచార్జి కాపుగంటి శ్రీనివాసరావు, సుబ్బారావు, జ్యోతి, బంగారునాయుడు, శిలపరశెట్టి శేఖర్, ఎం.చిన్నికృష్ణ, బూత్ ఇంచార్జి సరిస అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు శ్మశానం పనులను కదలిక

త్వరగా పూర్తి చేసేలా చర్యలు : తహశీల్దార్ హేమంత్

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రంలో ఎట్టకేలకు శ్మశాన నిర్మాణానికి పనులు ప్రారంభమయ్యాయి. విశాఖ-రాయ్‌పూర్ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంలో జామికి చెందిన శ్మశానం పూర్తిగా స్వాధీనానికి గురయింది. దీనిపై స్థానిక నేతలు, అధికారులు ప్రయత్నాల మేరకు హైవే నిర్మాణ దారులు శ్మశానం నిర్మాణానికి అంగీకరించారు. కానీ ఏళ్ళు గడుస్తున్నా పనులు ప్రారంభించకపోవడంతో పాటు స్థానికంగా జరుగుతున్న హైవే పనులు పూర్తి దశలో ఉండడంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందారు. స్థానిక తహశీల్దార్ జి. హేమంత్‌కుమార్ శ్మశానానికి స్థల సేకరణ పూర్తి చేసి అప్పగించారు. పనులు ప్రారంభించకపోవడంతో స్థానిక పంచాయతీ పెద్దలు, నేతలు అల్లు సత్యాజీ తదితరులు అధికారులపై ఒత్తిడి తెచ్చారు. ఈమేరకు హైవే నిర్మాణ దారులు స్పందించి శ్మశాన పనులను ప్రారంభించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న పనులను శనివారం తహశీల్దార్ హేమంత్‌కుమార్, స్థానిక నేత అల్లు సత్యాజీ, వార్డు సభ్యులు, స్థానికులు అంతా కలిసి పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూస్తానని తహశీల్దార్ హామీ ఇచ్చారు.

టిడిపి ఇంచార్జి ఆధ్వర్యంలో

బాబుతో నేను కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం: నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి బోనెల విజయచంద్ర, మాజీ శాసనమండలి సభ్యులు ద్వారపురెడ్డి జగదీష్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం పార్వతీపురం పురపాలక సంఘంలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించగా, రెండోపూట పెదబొం డపల్లి గ్రామంలో నిర్వహించారు. మాజీ సీఎం, టీడీపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుకు సంఘీభావాన్ని ప్రకటించి ఆయనకు మద్దతుగా గత 35రోజుల నుండి కార్యక్రమాలు పెద్దఎత్తున చేస్తున్నట్లు తెలిపారు .చంద్ర బాబు అక్రమకేసులు గూర్చిప్రతీ ఇంటికి వెళ్ళి వివరించారు. తక్షణమే బాబును విడుదల చేయాలని, ఆయనపై పెట్టిన అక్రమకేసులు రద్దు చేయాలని, బెయిల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా గ్రామాలలో దేవాలయాలలో పూజలు నిర్వహించి బాబుకు మంచి జరగాలని కోరారు.చంద్రబాబు ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ డి.శ్రీదేవి,పార్టీ నేతలు గుంట్రెడ్డి రవికుమార్, బార్నాల సీతారాం, కోరాడ నారాయణరావు, తాతపూడి వెంకటరమణ, కోలబాబు గొట్టాపు వెంకట నాయుడు, పోలసత్యనారాయణ, బోను దేవిచంద్రమౌళి, బుడితి శ్రీరాములు, గౌరజాన చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న ఉపా, ఎన్ఐఏ లను రద్దు చేయాలి

ప్రగతిశీల కార్మిక సమాక్య రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి

విశాలాంధ్ర-బొబ్బిలి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ప్రశ్నించే గొంతులను అణచి వేయడానికి ఎన్ఐఏ , ఉపా చట్టాలు కింద అక్రమ కేసులు బనాయించి పౌర హక్కులను హరిస్తున్నారని తక్షణమే ఉపా, ఎన్ఐఏ చట్టాలను రద్దు చేయాలని ఎన్ఐఏ పోలీసులు సోదాలు ఖండించాలని ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రజా సంఘాల్లో పనిచేస్తున్న కార్యకర్తలు, ఎన్ఐఏ కేసులను వాదిస్తున్న వాదిస్తున్న న్యాయవాదులు ఇళ్లలో ఎన్ఐఏ పోలీసులు అక్రమ సోదాలను ఖండించారు. అందులో భాగంగానే బొబ్బిలి మండలం పిరిడి గ్రామంలో ప్రజా కళామండలి కళాకారుడు తూముల సింహాచలం ఇంట్లో ఇటీవల ఎన్ఐఏ పోలీసులు సోదాలు చేయడంపై తీవ్రంగా ఖండించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడవుల్లో అపార విలువైన ఖనిజ సంపదను వెలికి తీయడానికి అడవుల నుండి ఆదివాసీలను తరిమి వేయ దానికి చేస్తున్న కుట్రలను ప్రశ్నించడంతో ప్రజా సంఘాల నాయకులు పైన ఉపా, ఎన్ఐఏ పోలీసులు అక్రమ కేసులు పెట్టి జైల్లో అన్యాయంగా ఉంచుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఆదానీ అంబానీ, మల్టీ నేషనల్ కంపెనీలకు కారు చౌకగా అప్పగిస్తున్నారని అందులో భాగంగానే విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటు సంస్థలకు అమ్మ కాలు చేయడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. సమా వేశంలో ప్రగతి శీల కార్మిక సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు తమటాల అప్పలనాయుడు, రాయితీ సత్యం,డివి రమణ, ప్రజా కళా మండలి గాయకులు తూముల సింహాచలం, నల్లి తవిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెదపెంకి గ్రామ చెరువులో

లక్ష రూపాయల చేపలు మృతి

విశాలాంధ్ర-బలిజిపేట: మండలంలోని పెదపెంకి గ్రామం లో చినకొచ్చి చెరువులో లక్ష రూపాయల విలువ చేసే చేపలు మృతి చెందడంతో చెరువును కొనుకొని చేప పిల్లలు వదిలిన వాడాడ గంగరాజు లబోదిబో మంటున్నాడు. సొసైటీ చెరువును ఆయన అప్పులుచేసి లీజు చెల్లించి చేపలువేయగా రైతులు ఇదే చెరువులో గోగునార వేయడంవల్ల, ఇతర కారణాలువల్ల తనచేపలు మృత్యు వాత పడటంతో తనను ఆదుకోవాలని కోరుతున్నారు. దీనిపై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. చేపలు వదిలిన గంగరాజును ఆదుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.

800 రోజులు పూర్తిచేసుకున్న పార్వతీపురం అమ్మ అన్న ప్రసాద వితరణ

అమ్మా సేవాసమితి అన్నసంతర్పణ కార్యక్రమ నిర్వహణ బేష్

అన్నివర్గాలనుండి ఆధరణ, అభినందనలు అందుకుంటున్న అమ్మా సేవా సమితి సభ్యులు

విశాలాంధ్ర-పార్వతీపురం/ బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోగల జిల్లాఆసుపత్రి వద్ద జిల్లెళ్లమూడిఅమ్మ పూర్వవిద్యార్థులు, ప్రస్తుత పదవీవిరమణ చేసిన తెలుగు పండిట్ ఉపాధ్యాయులు గడచిన 800రోజులుగా నిర్వహిస్తున్న అమ్మ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహణవల్ల ఎంతోమంది నిరుపేదలకు, రోగులకు, ఆసుపత్రిలో సేవలు అందిస్తున్న చిరుద్యోగులకు ఉపయోగకరమని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ , జిల్లా వైద్య సమన్వయ అధికారి డాక్టర్ వాగ్దేవి తెలిపారు.శనివారం ఆమెచేతుల మీదుగా అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.2021ఆగస్టు ఆరున పార్వతీపురం అమ్మ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభంచేసి ఇంతవరకు 800రోజులు బ్రేక్ లేకుండా ఎన్ని కష్టాలు ఎదురైనా ఆపకుండా నిర్వహించడం పట్ల ఆమె అభినందనలు తెలిపాటు.పార్వతీపురం అమ్మ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అష్టశత దినోత్సవానికి ముఖ్య అతిథిగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాగ్దేవి హాజరై ముందుగా అమ్మ చిత్రపటానికి పూలమాలవేసి,దీప ప్రజ్వలన చేశారు.అమ్మ బిడ్డలందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రార్థన చేసి అందరిచేత అమ్మ నామాన్ని చెప్పించారు.అన్న ప్రసాద వితరణ ప్రాంగణం అంతా అమ్మ నామంతో మారుమ్రోగింది.వాగ్దేవి జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి సభ్యులు చేస్తున్న కృషి ,సేవలు ఎనలేనివనిఅమ్మ కుటుంబం పార్వతీపురం సభ్యులు అందరూ ఎంతో ఉత్సాహంగా అమ్మ అన్న ప్రసాద వితరణ ప్రాంగణానికి చేరుకొని అన్నయాగ ప్రాంతాన్ని, అమ్మ చిత్రపటాన్ని, అన్నపూర్ణాలయాన్నీ ఎంతో అందంగా తీర్చిదిద్దారు. అప్పటికే అన్న ప్రసాదం కోసం వచ్చిన ప్రజలందరికీ అమ్మ ప్రేమతత్వం గురించి తెలియ జేసి,అన్న ప్రసాద వితరణ వైశిష్ట్యాన్ని ,నేటి కార్యక్రమ విశేషాల్ని వివరించడం జరిగింది. ఈరోజు మహాలయ అమావాస్య సందర్భంగా 14మంది దాతలు వారిపూర్వీకులను తలుచుకుంటూ,వారిజ్ఞాపకార్థం,వారి పితృదేవతల ప్రత్యర్థం అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.నేటి మన పార్వతీపురం అమ్మ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అష్ట శత దినోత్సవానికి ముఖ్య అతిథిగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాగ్దేవి హాజరై ముందుగా అమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి,దీప ప్రజ్వలన చేశారు.అమ్మ బిడ్డలందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రార్థనచేసి అందరిచేత అమ్మ నామాన్ని చెప్పించారు.అన్న ప్రసాద వితరణ ప్రాంగణమంతా అమ్మ నామంతో మారుమ్రోగింది.అనంతరం డాక్టరు వాగ్దేవి జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి సభ్యులు చేస్తున్న కృషి ,సేవలు ఎనలేనివని కొనియాడుతూ అమ్మకు నమస్సులు తెలియజేస్తు, అమ్మ బిడ్డలందరికీ ధన్యవాదాలు , అభినందనలు తెలుపుతూ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.శనివారం జరిగిన అన్న సంతర్పణ కార్యక్రమంలో 200 మందికి అమ్మ అన్న ప్రసాదంతోపాటు లడ్డూ ప్రసాదాన్ని కూడా అందజేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో అమ్మ కుటుంబం పార్వతీపురంసభ్యులు శ్రీరామమూర్తి నాయుడు, గంటేడ సోమేశ్వరరావు, గంటేడ చిన్నం నాయుడు,అడివి నాయుడు, దాలినాయుడు,చిన్నం నాయుడు,జి.అప్పలరాజు,గంగు నాయుడు,త్రినాథరావు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శనివారంనాడు జి.సరళ- విశాఖపట్టణం, పమిడిపల్లి.రాజ శేఖర్,మాధవీలత-హైదరాబాద్,చుక్క. గీతాదేవిబి హైదరాబాద్, చుక్క.మాధవ రావు, గీతాదేవి -హైదరాబాద్,గ్రంధి సుబ్బారావుకుటుంబ సభ్యులు-పార్వతీపురం, కొత్తగుండు. శంకరరావు,కృష్ణ,శ్రీనివాస రావులు-పార్వతీపురం, అట్టాడ గౌరీ-పార్వతీపురం, గొంగాడ. శివాజీ, హిమబిందు దంపతులు-విజయనగరం, ఆర్.కే.ఫౌండేషన్-పార్వతీపురం, కే.శేషగిరిరావు-విజయనగరం, మరిశర్ల ధనుంజయ నాయుడు, లత దంపతులు- పార్వతీపురం ,బూరి.శ్రీనివాస రావు,మురళి,కార్తికేయ నాయుడు- చంద్రంపేట, చొక్కాపు. జానకమ్మ-చొక్కాపువానివలసగ్రంధి శ్యామ సుందరరావుకుటుంబ సభ్యులు-పార్వతీపురం దాతలు తమ కుటుంబ సభ్యులు పేరిట అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 800రోజున అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించదానికి ముందుకు వచ్చిన దాతలకు అమ్మా సేవా సమితి అధ్యక్ష,కార్యదర్శులు సోమేశ్వరరావు, చిన్నంనాయుడులు ధన్యవాదాలు తెలియజేసారు.